ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 10.06.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల కీలక సమావేశం న్యూఢిల్లీలో కొనసాగుతోంది.

2. ప్రధానమంత్రిగా 12 ఏళ్ల పాటు సుధీర్ఘంగా కొనసాగుతున్న నరేంద్రమోదీకి పలువురు ప్రపంచ నేతలు, కేంద్ర మంత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

3. గుర్తింపు పొందిన హోమియోపతి వైద్యులపై ప్రకటనలు చేసేటప్పుడు మీడియా సంస్థలు, ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జాతీయ హోమియోపతి కమిషన్ సూచించింది.

4. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మించిన ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ శాశ్వత కార్యాలయ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ప్రారంభించారు.

## REV. EVE.NDA-MEETING

ఎన్డీయే భాగస్వామ్య పక్షాల కీలక సమావేశం న్యూఢిల్లీలో కొనసాగుతోంది. ఎన్డీయే ప్రభుత్వం విజయవంతంగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా , దేశంలో అత్యంత సుదీర్ఘకాలం నిరంతరాయంగా సేవలు అందించిన ప్రధానిగా నరేంద్రమోదీ రికార్డు సృష్టించిన నేపథ్యంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు బిజేపి అధ్యక్షుడు నితిన్ నబీన్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఏకనాథ్ షిండే, చిరాగ్ పాశ్వాన్, హెచ్.డి. కుమారస్వామి సహా ఎన్డీయే కూటమిలోని మిత్రపక్షాల అగ్రనేతలందరూ హాజరయ్యారు. వీరితో పాటు ఎన్డీయే పాలిత ప్రాంతాలకు చెందిన

22 రాష్ట్రాల ముఖ్యమంత్రులు , ఉప ముఖ్యమంత్రులు కూడా ఈ  సమావేశంలో పాల్గొన్నారు. జాతీయ అభివృద్ధి కార్యక్రమాలు , మౌలిక వసతుల ప్రాజెక్టుల సమీక్షతో పాటు , 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే విజన్‌పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నారు.

NSD

**EVE-CABINET-BRIEFING**

అత్యధిక కాలం పనిచేసిన  , ఎన్నికైన ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించిన నరేంద్ర మోదీని అభినందిస్తూ కేంద్ర మంత్రి మండలి ఈరోజు ఒక తీర్మానాన్ని ఆమోదించింది. కేబినెట్ సమావేశం అనంతరం న్యూఢిల్లీలో సమాచార , ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ... దేశానికి ప్రధానమంత్రిగా, పీఎం మోదీ అందిస్తున్న నిరంతర సేవలకు గానూ ఈ చారిత్రాత్మక మైలురాయిని తీర్మానంలో  ప్రశాంసించారు. ఈ సందర్భంగా పలు , తీర్మానాలను కూడా చర్చించినట్లు తెలిపారు.

బైట్: అశ్విని వైష్ణవ్

ఈ సమావేశంలో  2,169 కోట్ల  రూపాయల వ్యయంతో అహ్మదాబాద్ మెట్రో ఫేజ్ - 2A విస్తరణకు కేబినెట్ ఈరోజు ఆమోదం తెలిపినట్లు అశ్వని వైష్ణవ్ పేర్కొన్నారు. ఐదు స్టేషన్లతో కూడిన ఆరు కిలోమీటర్ల పొడవైన మెట్రో కారిడార్ ఇందులో ఉందన్నారు.. ఫేజ్ 2A అందుబాటులోకి వస్తే , అహ్మదాబాద్-గాంధీనగర్ మధ్య  77 కిలోమీటర్లకు పైగా మెట్రో రైల్ నెట్‌వర్క్ క్రియాశీలకంగా మారుతుందని మంత్రి తెలిపారు.

బైట్: అశ్విని వైష్ణవ్

ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల సముదాయం , కేంద్ర ప్రభుత్వ నివాస సముదాయాల నిర్మాణానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పేర్కొన్నారు.

NSD

**SRI-LANKAN-PREZ---PM-MODI-CONGRATULATED**

దేశంలోనే అత్యధిక కాలం పనిచేసిన ఎన్నికైన ప్రధానమంత్రిగా గుర్తింపు పొందిన నరేంద్రమోదీకి ప్రపంచ నేతలు అభినందనలు తెలిపారు. శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకే, పాపువా న్యూ గినియా ప్రధాన మంత్రి జేమ్స్ మరాపే , ట్రినిడాడ్ అండ్ టోబాగో ప్రధానమంత్రి కమలా ప్రసాద్-బిస్సేసర్ తదితరులు పీఎం మోదీ పరిపాలనా సంస్కరణలను , అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం చేసిన కృషిని , ఆర్థికంగా శక్తివంతమైన భారతదేశం కోసం ఆయనకున్న విజన్‌ను కొనియాడారు.

**NSD**

## PM WORLD LEADERS MINISTERS INDUSTRY

ప్రధానమంత్రిగా 12 ఏళ్ల పాటు సుదీర్ఘంగా కొనసాగుతున్న నరేంద్రమోదీకి పలువురు కేంద్ర మంత్రులు అభినందనలు తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ఈ 12 ఏళ్ల కాలం భారతదేశ ఆత్మగౌరవాన్ని, పునరుద్ధరించారని అమిత్ షా అన్నారు. మోదీ హయాంలో దేశ సరిహద్దులు సురక్షితంగా మారాయని , కాశ్మీర్ నుండి ఆర్టికల్ 370 రద్దు చేయబడిందని , రామాలయం నిర్మించబడిందని , నక్సలిజం నిర్మూలించబడిందని ఉగ్రవాదానికి తగిన సమాధానం ఇవ్వబడిందని చెప్పారు.

నరేంద్రమోదీ నాయకత్వం , విజన్, జాతీయ అభివృద్ధి పట్ల భారత ప్రజలు ఉంచిన అచంచలమైన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని డాక్టర్ జైశంకర్ పేర్కొన్నారు.

గడిచిన 12 ఏళ్లలో ప్రధాని మోదీ నాయకత్వం భారతదేశ వృద్ధి పథాన్ని మార్చేలా అనేక సంస్కరణలను తీసుకువచ్చిందని మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఎన్నో సాహసోపేతమైన సంస్కరణలను చేపట్టిందని , మంత్రి నిర్మలా సీతారామన్ అభినందనలు తెలిపారు.

4,399 రోజుల ప్రయాణం సాధికారత , సంపన్న, అభివృద్ధి చెందిన , స్వావలంబన కలిగిన భారతదేశ నిర్మాణంలో ఒక సువర్ణ అధ్యాయమని మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.

దేశంలో అత్యంత సుదీర్ఘకాలం ఎన్నికైన ప్రధానిగా పనిచేసిన నరేంద్ర మోదీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , నాగాలాండ్ ముఖ్యమంత్రి నెయిఫియు రియో సోషల్ మీడియా ట్వీట్ ద్వారా అభినందనలు తెలిపారు.

**NSD**

**PM-NITI AAYOG**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో 'నీతి ఆయోగ్' 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. 'వికసిత్ భారత్' 'టీమ్ ఇండియా' విజన్‌కు అనుగుణంగా, ఈ ఏడాది థీమ్ "వికసిత్ భారత్ @2047 కోసం సమగ్ర మానవాభివృద్ధి" గా నిర్ణయించారు. ఇది సామాజిక-ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతి భారతీయుడి సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారిస్తుంది. ఈ విజన్‌ను సాకారం చేసుకోవడానికి , దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతి పౌరుడికి స్పష్టమైన ఫలితాలను అందించే విధానాలపై గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తారు. మానవ మూలధనం , భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యాలు, ఉత్పాదక ఉపాధి , వ్యవస్థాపకత, వికేంద్రీకృత వృద్ధి , ఆరోగ్యం, పోషకాహారం, సంక్షేమం, అందరికీ సమానత్వం వంటి నాలుగు ప్రధాన స్తంభాల చుట్టూ ఈ చర్చలు కేంద్రీకృతమై ఉన్నాయి. దేశ వ్యాప్తంగా నైపుణ్యాలను మెరుగుపరచడం, ఉపాధి అవకాశాలను సృష్టించే చర్యలపై చర్చిస్తారు. దేశాభివృద్ధిపై జాతీయ విజన్‌తో రాష్ట్రాల విజన్‌ను అనుసంధానించడం, ఉమ్మడి విధానాన్ని బలోపేతం చేయడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం. గతేడాది డిసెంబర్ 26 నుండి 28 వరకు జరిగిన 5వ జాతీయ ప్రధాన కార్యదర్శుల కాన్ఫరెన్స్ సిఫార్సులపై కూడా నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ దృష్టి సారించనుంది.

**NSD**

**FCDA**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "భారత్ ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్టులో భాగంగా రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, మీర్ఖాన్‌పేటలో నూతనంగా నిర్మించిన ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ( FCDA) శాశ్వత కార్యాలయ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నగర విస్తరణ, మౌలిక వసతుల కల్పన, ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణ లక్ష్యంగా ఈ అథారిటీ పని చే స్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

డెస్క్

**VP-BHARATHIRAJA**

ప్రముఖ సీనియర్ చలనచిత్ర దర్శకుడు భారతీరాజా మృతి పట్ల ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. భారతీరాజా ఒక అద్భుతమైన దర్శకులని, గ్రామీణ భారతదేశ ఆత్మను , మానవ భావోద్వేగాలను వెండితెరపై అత్యంత సహజంగా ఆవిష్కరించి తమిళ సినిమాను విప్లవాత్మకంగా మార్చారని సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నా రు. విలక్షణమైన సినిమా శైలి , మరపురాని పాత్రలు , అద్భుతమైన చిత్రాల ద్వారా భారతీయ చలనచిత్ర రంగంపై చెరగని ముద్ర వేశారని , రాధాకృష్ణన్ పేర్కొన్నారు. భారతీరాజా మరణం సినీ ప్రపంచానికి తీరని లోటని పేర్కొంటూ... ఆయన కుటుంబ సభ్యులకు , ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు ఉపరాష్ట్రపతి తన సానుభూతిని తెలియజేశారు.

**NSD**

**జాతీయ హోమియోపతి కమిషన్**

గుర్తింపు పొందిన హోమియోపతి వైద్యులపై ప్రకటనలు చేసేటప్పుడు మీడియా సంస్థలు , భాగస్వాములు, సాధారణ ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జాతీయ హోమియోపతి కమిషన్ ఒక అడ్వైజరీ జారీ చేసింది. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, సామాజిక మాధ్యమాలలో హోమియోపతిపై వస్తున్న , తప్పుదోవ పట్టించే ప్రకటనలను కమిషన్

సుమోటోగా స్వీకరించింది. కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ తారకేశ్వర్ జైన్ మాట్లాడుతూ... 'నేషనల్ కమిషన్ ఫర్ హోమియోపతి యాక్ట్ , 2020' కింద హోమియోపతి చట్టబద్ధంగా గుర్తింపు పొందిన వైద్య విధానమని స్పష్టం చేశారు. హోమియోపతి మందులు 'డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ , 1940' కింద నియంత్రించబడతాయన్నారు. హోమియోపతిలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు కమిషన్ నిర్దేశించిన విద్యా చట్టం ప్రకారం నిర్వహించబడుతున్నాయని, నీట్ అర్హత సాధించిన అభ్యర్థులకే ఇందులో ప్రవేశాలు కల్పిస్తారని పేర్కొన్నారు.

**NSD**

**ఎస్. జైశంకర్ - బల్గేరియా**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు బల్గేరియా రాజధాని సోఫియాలోని జాతీయ చారిత్రక మ్యూజియాన్ని సందర్శించారు. శతాబ్దాల నాటి అద్భుతమైన కళాఖండాల సేకరణను తాను పరిశీలించానని, బల్గేరియా తన సుసంపన్నమైన చరిత్రను , సాంస్కృతిక వారసత్వాన్ని ఎంతటి శ్రద్ధతో పరిరక్షించిందో తెలుసుకోవడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. సోఫియా పర్యటనలో ఉన్న విదేశాంగ మంత్రి , అక్కడ బల్గేరియా అగ్రనాయకత్వంతో భేటీ కానున్నారు . ఆ దేశ విదేశాంగ మంత్రితో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

రేపు ఫిన్లాండ్‌లో పర్యటించి, అక్కడ జరగనున్న 14వ 'కుల్తారంత చర్చల' లో పాల్గొంటారు. ఈ పర్యటనలో ఇతర మంత్రులతో కలిసి పలు సమావేశాలు నిర్వహిస్తారు.

**NSD**

**బలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ అధినేత**

పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్తాన్ అవలంబిస్తున్న విధానాలపై బలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ అధినేత డాక్టర్ అల్లా నజర్ బలోచ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ

ప్రాంతంలో పెరుగుతున్న ప్రజల నిరసనలు , ప్రాథమిక హక్కులు , స్వయం నిర్ణయాధికారం , రాజకీయ స్వేచ్ఛకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

మరోవైపు, పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లో నిరసనకారులకు , భద్రతా దళాలకు మధ్య జరిగిన ఘర్షణల్లో 30 మందికి పైగా మరణించగా , సుమారు 200 మంది గాయపడినట్లు నివేదికలు సూచిస్తున్నాయి.

**NSD**

**వాతావరణం**

రానున్న మూడు రోజుల్లో ఢిల్లీ-ఎన్‌సిఆర్ పరిధిలో గణనీయమైన వాతావరణ మార్పులు వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు , దుమ్ము తుఫాను, వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో తీవ్రమైన ఎండల నుండి ఉపశమనం లభించనుంది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, సిక్కిం, తీరప్రాంత కర్ణాటక , పశ్చిమ బెంగాల్‌లోని ఉప-హిమాలయ ప్రాంతాలలో అక్కడక్కడా భారీ నుండి చాలా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బీహార్ , అంతర్గత కర్ణాటక , కేరళ, మాహే, కొంకణ్, గోవా, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ సంస్థ అంచనా వేసింది. మరోవైపు హర్యానా, పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో వడగాల్పులు వీచే పరిస్థితులు కొనసాగుతాయని పేర్కొంది.

NSD

**హార్దిక్ పాండ్యా**

అఫ్గానిస్తాన్‌తో జరగబోయే మూడు వన్డేల సిరీస్‌కు ముందే , భారత వన్డే జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. విరాట్ కోహ్లీ తర్వాత , హార్దిక్ పాండ్యా కూడా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. దక్షిణాఫ్రికాలో జరగనున్న 2027 వన్డే ప్రపంచ కప్‌కు భారత్ సన్నద్ధతను

ఈ సిరీస్ ద్వారానే ప్రారంభించనుంది. హార్దిక్ క్వాడ్రిసెప్స్  గాయంతో బాధపడుతున్నాడని ,

నయం కావడానికి మూడు వారాల సమయం పడుతుందని సమాచారం.

**NSD**

**SWATI EP-I 10.06.2026**

**REV. EVE.NDA-MEETING**

A meeting of the National Democratic Alliance (NDA) is underway in the national capital. The meeting is being held to celebrate NDA government completing 12 years and Prime Minister Narendra Modi becoming the longest continuously serving elected Prime Minsiter of India.

All constituents of the Alliance besides the top leadership of the BJP including Prime Minister Modi is attending the meeting. The NDA meeting is also being attended by chief ministers and deputy chief ministers of all 22 NDA governed states and Union Territories besides the leaders of all alliance constituents. BJP president Nitin Nabin, TDP chief Chandrababu Naidu, **JD(U) leader Sanjay Jha**, Shiv Sena chaief Eknath Shinde, LJP(R) leader Chirag Paswan, NCP leader Sunetra Pawar, JSP leader Pawan Kalyan, HAM leader Jitan ram Manjhi, JD(S) leader H D Kumaraswamy and RLD leader Jayant Chaudhary attending the meeting among others. The meeting will focus on reviewing various national development programmes, infrastructure programmes and the Modi government’s vision to transform the nation into a developed country by 2047. <><><>

**ANUPAM/1702**

**GAURAV DP-I 10.06.2026**

**PM WORLD LEADERS MINISTERS INDUSTRY**

World leaders have congratulated Prime Minister Narendra Modi on becoming India’s longest-serving elected Prime Minister of the country. A report:

**V/C- PRIYA IN GNR MAIL**

***President of Sri Lanka, Anura Kumara Disanayaka, Prime Minister of Papua New Guinea, James Marape, Prime Minister of Trinidad and Tobago, Kamla Persad-Bissessar hailed PM Modi’s***

***transformative governance, his advocacy for the Global South, and his vision of an inclusive and economically dynamic India. Union Ministers including Amit Shah, Dr S Jaishankar, Piyush Goyal, Nirmala Sitharaman and Shivraj Singh Chouhan among others have wished Prime Minister Narendra Modi on becoming the longest continuous serving elected Prime Minister of India.***

***Mr Shah said that these 12 years of Prime Minister Modi have been about restoring India's pride, cultural renaissance, and freeing the nation from the mentality of servitude. He underlined that during Mr Modi's tenure, the country's borders were secured, Article 370 was abrogated from Kashmir, the Ram Temple was built, Naxalism was eradicated, and a befitting response was given to terrorism.***

***Dr Jaishankar noted that this achievement reflects the enduring trust and confidence that the people of India placed in PM Modi's leadership, vision and commitment to national development.***

***Mr Goyal said that over the last 12 years, PM Modi's leadership has ushered in transformative reforms that have reshaped India's growth journey.***

***Ms Sitharaman added that during this period, the NDA government under PM Modi has delivered bold reforms and has implemented several initiatives with unprecedented pace and scale.***

***Mr Chouhan said that the journey of 4 thousand 399 days is a golden chapter in the construction of an empowered, prosperous, developed, and self-reliant India.***

***Industry leaders have congratulated Prime Minister Narendra Modi on the completion of 12 years of transformative leadership. President of FICCI Anant Goenka said, the past twelve years have been characterised by the steady consolidation of India's economic fundamentals.***

***Director General of CII, Chandrajit Banerjee said, during this period, India has witnessed remarkable progress across***

***multiple fronts, strengthening its position as one of the world’s leading economies and emerging as a confident global voice.***

***Secretary General of ASSOCHAM Saurabh Sanyal also congratulated Prime Minister Modi saying his visionary leadership has driven inclusive growth, strengthened India’s business ecosystem, and transformed the nation’s economic landscape. Priya Mondal, Akashvani News, Delhi.***

**PRIYA/1339 HRS**

**GAURAV : PAWAN DP-II 10.06.2026**

**SRI LANKAN PREZ - PM MODI CONGRATULATED**

Sri Lankan president Anura Kumara Dissanayake on Wednesday congratulated Prime Minister Narendra Modi on becoming the longest-serving elected Prime Minister in India’s history, highlighting the strength of bilateral ties. In a message shared on X, he noted that Sri Lanka “values our close partnership” with India and expressed confidence in further deepening cooperation across sectors.

The message comes amid continued engagement between the two neighbours on economic recovery, connectivity, and regional security. India has been a key partner in Sri Lanka’s recent stabilization efforts, providing financial assistance and development support. The latest gesture underscores the diplomatic warmth and strategic importance both sides attach to their relationship.

Sri Lanka had conferred Prime Minister Modi with its highest honour Mitra Vibhushana during his visit to the island nation last year.

<><><>

**DR. AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/1345 HRS**

**GAURAV DP-I 10.06.2026**

**PM-NITI AAYOG**

Prime Minister Narendra Modi will chair the 11th Governing Council Meeting of NITI Aayog tomorrow at Rashtrapati Bhavan Cultural Centre in New Delhi. In line with the Prime Minister's vision of 'Team India' for a Viksit Bharat, this year's theme, 'Inclusive Human Development for Viksit Bharat @2047', focuses on the well-being and development of every Indian, regardless of age, region, gender, or socio-economic background.

The Governing Council Meeting will deliberate on the approach to realise this vision and translate it into concrete, measurable outcomes for every citizen across the country. This Governing Council Meeting will bring together Chief Ministers and Lieutenant Governors to discuss the Inclusive Human Development Framework, anchored around four core pillars, Foundational Human Capital and Future-Ready Skills; Productive Employment, Entrepreneurship and Decentralised Growth; Health, Nutrition and Wellbeing; and Equity and Dignity for All. Measures for promoting entrepreneurship, enhancing skilling, and creating sustainable employment opportunities across the country will also be deliberated upon in the meeting. The discussions will further focus on collectively charting an Implementation Roadmap that leverages key enablers, including Governance, Digital Public Infrastructure, Convergence, Partnerships, and Data-driven Systems, alongside a structured mechanism to track short, medium, and long-term outcomes, ensuring accountability and measurable impact. A key thrust will be on aligning State Visions with the National Vision on Inclusive Human Development, reinforcing a unified and collaborative approach toward equitable and sustainable growth. The Governing Council of NITI Aayog will also focus on the recommendations of the 5th National Conference of Chief Secretaries held during 26th to 28th December last year.

**<><>ANUPAM/1344 HRS**

**SWATI EP-II 10.06.2026**

**BLF-POK VIOLENCE**

The Chief of the Balochistan Liberation Front, Dr. Allah Nazar Baloch, has criticised Pakistan's policies in Pakistan-occupied Jammu and Kashmir, saying that growing public resistance in the region reflects demands for fundamental rights, self-determination, and political freedom. According to media reports, Dr. Baloch alleged that Pakistan has increasingly relied on repression to suppress dissent but has failed to curb demands for political and economic rights. He claimed that key decisions affecting the region are taken in Islamabad rather than by locally elected representatives. The Balochistan Liberation Front chief also alleged that the use of force against protesters and political activists highlights the inability of the Pakistani state to address growing calls for greater autonomy and political rights.

Meanwhile, reports indicate that more than 30 people have been

killed and around 200 injured in clashes between protesters and security forces in Pakistan-occupied Jammu and Kashmir.**<><><>**

**RR/ANI/1640 HRS**

**SWATI EP-I 10.06.2026**

**VP-BHARATHIRAJA**

Vice President CP Radhakrishnan has expressed grief over the demise of veteran filmmaker Bharathiraja. In a social media post, the Vice President said that Bharathiraja was a visionary storyteller who revolutionized Tamil cinema by bringing the soul of rural India and the depth of human emotions to the silver screen with remarkable authenticity. Mr Radhakrishnan said, through his distinctive cinematic language, unforgettable characters, and timeless films, Bharathiraja left an indelible mark on Indian cinema and inspired generations of filmmakers and artists. He added that Bharathiraja's passing is an irreparable loss to the world of cinema and conveyed his heartfelt condolences to the bereaved family, and admirers of the legendary filmmaker across the globe. <><><>

**SHIVANG/1636 HRS**

**GAURAV DP-I 10.06.2026**

**DAY IMD- WEATHER**

India Meteorological Department (IMD) has said that Delhi-NCR is expected to experience significant weather changes over the next three days, with thunderstorms, dust storms, and rainfall likely to bring much-needed relief from the scorching temperatures. Arunachal Pradesh, Assam, Meghalaya, Sikkim, Coastal Karnataka and Sub Himalayan West Bengal likely to witness heavy to very heavy rainfall at isolated places during the day. The weather agency further predicted heavy Rainfall at isolated places over Bihar, Interior Karnataka, Kerala, Mahe, Konkan, Goa, Nagaland, Manipur, Mizoram, Tripura, Tamil Nadu, Puducherry, Karaikal and Telangana during the day. Meanwhile, Haryana, Punjab, West Uttar Pradesh, Chandigarh, Punjab, Himachal Pradesh, and Rajasthan to experience heatwave conditions.

**<><>AMAN/1339 HRS**

**GAURAV DP-II 10.06.2026**

**HARDIK PANDYA- ODI**

India have suffered yet another blow to their ODI squad ahead of the three-match ODI series against Afghanistan. After Virat Kohli, Hardik Pandya has been ruled out of the series, which is set to begin India's preparations for the 2027 ODI World Cup, to be held in South Africa. According to reports, Hardik is suffering from a quadriceps injury which will take three weeks to heal.

**<><>PAYAL/1412/NET**